
# షెడ్యూల్డ్ తెగల సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

- జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్




2 లో..


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం 14, జులై 2024


# పింఛన్ రికవరీ దుర్మార్గపు చర్య

- పండు ముసలోళ్లను డబ్బులు తిరిగి ఇవ్వాలని నోటీసులు
- కేసీఆర్ ఇచ్చిన పింఛన్ పైసలు రేవంత్ రెడ్డి లాక్కుంటున్నడు..
- నాడు అర్హులుగా గుర్తించిన అధికారులకు నేడు అనర్హులు ఎలా అయ్యారు..??
- 42మందికి ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలి
- కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడిందన్న చందంగా.. కొత్తగా అనేక పథకాలు ఇస్తామని.. ఉన్న సంక్షేమ పథకాలకు వచ్చే డబ్బును పెంచుతామని దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న లబ్ధిదారుల నుండి సొమ్మును వెనక్కు రాబట్టే వింత చేష్టలు మొదలుపెట్టిందని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి విమర్శించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ పండు ముసలోళ్లకు ఇచ్చిన పింఛన్ పైసలు తిరిగి రికవరీ చెయ్యాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని, కొత్తగూడెం మున్సిపాలిటీలో 42 మందికి ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

2 లో..

# నేడు కొత్తగూడెం నియోజకవర్గంలో ఎంపీ రఘురాంరెడ్డి పర్యటన

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ఆదివారం కొత్తగూడెంలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు స్థానిక రైల్వేస్టేషన్‌ను సందర్శించి, అక్కడ ప్రయాణికుల మౌలిక వసతులను పరిశీలించనున్నారు.



2 లో..

# వివాదంగా మారిన మిషన్ భగీరథ ఆపరేటర్ల స్థానికత అంశం

-విధులనుంచి తొలగింపబడిన వారే స్థానికత అంశాన్ని తెరపైకి తెచ్చారు

-ఎల్ అండ్ టి ప్రతినిధి

జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్ ) - మిషన్ భగీరథ పథకంలో పనిచేసే ఎల్ అండ్ టి సంస్థకు చెందిన కాంట్రాక్టు సిబ్బందికి మధ్య స్థానికత వివాదం తారాస్థాయికి చేరింది. వాటర్ ట్యాంకుల నుంచి గ్రామాల్లోకి నీళ్లను వదిలిపెట్టే సిబ్బంది మధ్య స్థానికత విషయంలో వాదనలు జరుగుతున్నాయి.మిషన్ భగీరథ పంప్ ఆపరేటర్లు వీరంతా పథకం ప్రారంభం దాదాపు ఏడేళ్లుగా ఎల్ అండ్ టి సంస్థకు చెందిన వివిధ ప్రాంతాల వ్యక్తులు.జూలూరుపాడు మండల 24 పంచాయతీల్లోని గ్రామాల్లో కాంట్రాక్ట్ పద్ధతిన పలు గ్రామాల పరిధిలో 16 మంది ఆపరేటర్లు పనిచేస్తున్నారు.వీరంతా విధులను ప్రతిరోజు నిర్వహించి తప్పనిసరిగా ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శుల వద్ద నమోదు చేస్తుంటారు.



2 లో..

## డ్రైనేజీ నిర్మాణం పై వ్యక్తిగత దూషణలకు దిగుతున్న నాయకులు

- ఇష్టం వచ్చినట్లు డ్రైనేజీ కొలతలు పెట్టడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం
- ఇండ్లు కోల్పోతున్న ప్రభుత్వానికి పట్టదా..
- హైకోర్టును ఆశ్రయించిన కాంట్రాక్టర్ పై గ్రామస్తులు ఆగ్రహం



2 లో..

# షెడ్యూల్డ్ తెగల సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి






భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్) షెడ్యూల్డ్ తెగల సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. శనివారం ఐ డి ఓ సి కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన ఎస్పీ రోహిత్ రాజ్, అధికారులతో కలిసి సమీక్ష సమావేశం లో జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సమావేశం లో ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లాలో షెడ్యూల్ తెగల అభివృద్ధికి చేపడుతున్న పనుల గురించి జాతీయ కమిషన్ సభ్యుడికి వివరించారు.అనంతరం జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ, జిల్లాలో షెడ్యూల్డ్ తెగల హక్కుల పరిరక్షణకై అధికారులు కృషి చేయాలని, షెడ్యూల్డ్ తెగల సాంఘిక – ఆర్థిక అభివృద్ధికి వివిధ ప్రణాళికల రూపకల్పనకు కృషి చేయాలని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలని, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రూపొందించిన ప్రణాళికలను షెడ్యూల్డ్ కులాల వారికి అందేవిధంగా చూడాలని అన్నారు. ఈ కమిషన్‌కు ఏదైనా కేసును విచారించే విషయంలో సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయని, ఏ చిన్న సమస్యను అయినా నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. అధికారులు తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యపై స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. జిల్లా లో వున్న అన్ని మైనింగ్ కాంట్రాక్టు వివరాలు అన్ని పది రోజుల్లో నివేదికలు సమర్పించాలి. ఇది గిరిజన జిల్లా వారికి అన్ని హక్కులు ఉంటాయి, కానీ ఇక్కడ పేరు గిరిజనులది పెత్తనం గిరిజనేతరులు చేస్తున్నారన్నారు. తాను భద్రాద్రి జిల్లా వాడినే నని, తనకు అన్ని తెలుసు నన్నారు. గిరిజనులు హక్కులను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి.జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాటశాలలు, కళాశాలలో చదువుకునే విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. వారు ఉన్నతంగా చదివి మంచి స్థాయిలో ఉండే విధంగా వారికి కల్పిస్తున్న సంక్షేమ ఫలాలు సమయానికి అందేలా అధికారులు చూడాలని అన్నారు. అందుకు కమిషన్ తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎక్కడ కూడా హక్కుల ఉల్లంఘన జరుగకుండా చూడాలని పోలీసు వారికి సూచించారు. అనంతరం వివిధ సమస్యలపై వచ్చిన జిల్లాలోని పలు మండలాల భాదితుల వివరాలు అడిగి తెలుసుకొని వినతులను స్వీకరించి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ కు సూచించారు. తెలంగాణలో ప్రధానంగా నాలుగు ఉమ్మడి జిల్లాలు అయినా ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, మహబూబాబాద్ జిల్లా పై ప్రత్యేక దృష్టి పెడతాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్, ఎస్ ఈఎన్ పిడిసిఎల్ కొత్తగూడెం బికం సింగ్,ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తానాజీ, ట్రావెల్ వెల్ఫేర్ డిడి మానెమ్మ, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, సిపిఓ శ్రీనివాసరావు, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా సంక్షేమ అధికారి అనసూయ, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిర, సివిల్ సప్లైస్ అధికారిని రుక్మిణి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణం పై వ్యక్తిగత దూషణలకు దిగుతున్న నాయకులు





**– అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే విధంగా డ్రైనేజీ నిర్మించాలన్న గ్రామస్తులు**

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుంచి జూలూరుపాడు రోడ్డు లోని లంకల వాగు వరకు నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణం పై అధికార, ప్రతిపక్ష, పార్టీలకు చెందిన నాయకులు సోషల్ మీడియా సాక్షిగా వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. దీంతో గ్రామస్తులు ఈ వ్యక్తిగత దూషణలు ఏ స్థాయికి చేరుకుంటాయోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ నిర్మాణం కాస్త అధికార, ప్రతిపక్ష, పార్టీల దూషణల వైపు మారడంతో అసలు డ్రైనేజీ నిర్మాణం జరుగుతుందో లేదోనని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా డ్రైనేజీ నిర్మాణాన్ని చేపడుతున్న ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఇప్పటివరకు డ్రైనేజీ కొలతలకు సంబంధించిన జీవో కాపీని చూపించకపోవడంతో అసలు డ్రైనేజీ కడతారా లేదా అనే సందేహం మరింత నెలకొంది.ఇది ఇలా ఉండగా డ్రైనేజీ నిర్మాణంలో ఇండ్లకు ఇబ్బంది లేకుండా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ఇటీవల శాసనసభ్యులు జారే ఆదినారాయణ ను గ్రామస్తులు కలిసి 22 అడుగుల్లో డ్రైనేజీ నిర్మించాలని లిఖితపూర్వకంగా లేఖను అందజేశారు.ఇదే విషయంపై దమ్మపేటలోని ఎమ్మెల్యే నివాసంలో చంద్రుగొండ గ్రామస్తులతో డ్రైనేజీ నిర్మాణం పై చర్చలు జరిపారు. ఇరువర్గాలు ఏక అభిప్రాయానికి రాకపోవడంతో గ్రామస్తులు తిరిగి వచ్చారు. ఇదే క్రమంలో కాంట్రాక్టర్ తమ డ్రైనేజీ నిర్మాణాన్ని ఎవరు అడ్డుకోవద్దని ఎవరైనా స్టే పిటిషన్ వేసిన అట్టివారికి స్టే ఇవ్వొద్దని హైకోర్టులో కేవేటర్ పిటిషన్ వేయడంతో గ్రామస్తులను మరింత ఆగ్రహాన్ని తెప్పించింది. ఇప్పటికే ఎలాంటి జీవో కాపీ లేకుండా ఓసారి పోలీసు వారిని అడ్డుపెట్టుకొని బలవంతంగా కొలతలు వేశారని. ఇప్పుడు కోర్ట్ ను ఆశ్రయించి మమ్మల్ని మరింత ఇబ్బందులు గురిచేయాలనే ఉద్దేశంతోనే ఇలా చేస్తున్నాడని గ్రామస్తులు సదర్ కాంట్రాక్టర్ తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. అధికారం డబ్బులు ఉంటే జనాన్ని భయపెట్టి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తారా అంటూ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు డ్రైనేజీ నిర్మాణం పై గ్రామస్తులతో చర్చించి అందరికీ ఆమోద్యయోగం అయ్యే విధంగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు

# నేడు కొత్తగూడెం నియోజకవర్గంలో ఎంపీ రఘురాంరెడ్డి పర్యటన



అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి కొత్తగూడెంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల, కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కలవనున్నట్లు ఎంపీ రఘురాంరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ తర్వాత సాయంత్రం 4 గంటలకు పెద్దమ్మతల్లి దేవస్థానానికి వెళ్లి.. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. 4:30 గంటలకు కేటీపీఎస్ అతిథి గృహానికి చేరుకుంటారు. అక్కడ పాల్వంచ రూరల్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కలవనున్నారు. పార్టీ శ్రేణులతో ఆత్మీయంగా చర్చించడంతోపాటు.. స్థానికంగా సమస్యలను తెలుసుకోనున్నారు.

# పింఛన్ రికవరీ దుర్మార్గపు చర్య

కేసీఆర్ నాయకత్వంలో గత ప్రభుత్వం వృద్ధులకు, ఒంటరి మహిళలకు, చేనేత కార్మికులకు, గీత కార్మికులకు, బీడీ వర్కర్లకు ఆసరా కింద రూ. 2016, దివ్యాంగులకు రూ. 4,116 ఆర్థిక సాయం అందించిందని తెలిపారు. మాయ మాటలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ఏవో సాంకేతిక కారణాలు చూపిస్తూ వేలాది మంది ఆసరా పెన్షన్ లబ్ధిదారుల నుండి డబ్బును ప్రభుత్వానికి వెనక్కు పంపమని నోటీసులు ఇస్తోందని, ఇది సరికాదన్నారు. ఒంటరి మహిళలుగా, అనేక రకాల వ్యాధులతో బాధపడుతూ చివరి జీవితపు అంచున్న ఉన్న వృద్ధుల నుండి కేసీఆర్ సర్కారు ఇచ్చిన ఆసరా పెన్షన్ సొమ్మును తిరిగి లాక్కోవడానికి ప్రయత్నించడం రేవంత్ సర్కార్ అమానవీయ వైఖరికి నిదర్శనమన్నారు. వెంటనే పేదల మీద ఇటువంటి దుర్మార్గపు చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో అర్హులుగా ఉన్న వారిని సర్వే చేసి గుర్తించిన అధికారులు... నేడు రేవంత్ రెడ్డి పాలనలో అనర్హులని తేల్చి నోటీసులు అందజేయడం విడ్డూరంగా ఉందన్నారు.నోటీస్ అందించిన ఏడు రోజుల్లో తీసుకున్న పింఛన్ మొత్తం చెల్లించకపోతే ప్రభుత్వం నుంచి పొందుతున్న అన్నిరకాల పెన్షన్లను నిలుపుదల చేయాలని ఆదేశాలు జారీ చేయడం నిరంకుశత్వ పాలనకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం పించన్ల రికవరీ పై పునరాలోచన చేసి పంపిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు.

# వివాదంగా మారిన మిషన్ భగీరథ

## ఆపరేటర్ల స్థానికత అంశం

ఏదైనా సందర్భంలో ఆపరేటరు విధులకు హాజరు అవ్వకపోతే ఆ రోజును కార్యదర్శి వద్ద రికార్డులో నమోదు చేస్తారు. ఏడేళ్ల నుంచి లేని కొత్త సమస్య కొంతమంది ఆపరేటర్లకు ఎదురవుతోంది. ఆ సమస్య విధులకు హాజరు అవడం లేదని కానీ,మిషన్ భగీరథ నీళ్లను ప్రజలకు అందివ్వడం లేదనీ కాదు, మిషన్ భగీరథ పథకంలో ఆపరేటర్లుగా పనిచేస్తున్న వ్యక్తులు స్థానికులు కాదనేది కొత్త సమస్య.కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తమను ఇబ్బందులు పెడుతున్నారని భగీరథ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ విధులను నిర్వహించి ఇళ్లకు వెళ్లిన అనంతరం కూడా ఫోన్ల ద్వారా తమను బెదిరింపులకు పాల్పడుతున్నారని సదరు ఆపరేటర్లు గగ్గోలు పెడుతున్నారు.ఆపరేటర్లలో కొందరు వ్యక్తులు రెండు గ్రూపులుగా విడగొట్టి లోకల్ నాన్ లోకల్ సమస్యను తెరమీదకి తెచ్చి పెద్ద చర్చనీయాంశంగా మార్చారని చెబుతున్నారు. మిషన్ భగీరథ పనులను ఎల్ అండ్ టి సంస్థ దక్కించుకొనక ముందే అదే సంస్థలో ఎన్నో ఏళు గా తాము పనిచేస్తున్నామని ఆపరేటర్లు పేర్కొంకొంటున్నారు.ఆ సంస్థలో పనిచేసిన వ్యక్తులను మిషన్ భగీరథ పథకం ఆపరేటర్లుగా జూలూరుపాడు మండలంలోని గ్రామాల్లో ఏడేళ్ల క్రితమే నియమించారని వారు తెలుపుతున్నారు. ఏడేళ్లు గా పనిచేస్తున్న తమపై స్థానికత అంశాన్ని తీసుకువచ్చి వివక్ష చూపడం సరికాదని పేర్కొంటున్నారు.మండలంలో పనిచేస్తున్న ఇద్దరు ఆపరేటర్లు విధులను సక్రమంగా నిర్వహించక పోవడాన్ని గుర్తించిన ఎల్ అండ్ టి సంస్థ ప్రతినిధులు వారిని విధుల్లోకి రానివ్వకపోవడంతో అదే వ్యక్తులు స్థానికత అంశాన్ని తెరపైకి తెచ్చి సమస్యను సృష్టిస్తున్నారని వాపోతున్నారు.ఆ ఇద్దరు వ్యక్తులకు మండలంలోని ప్రముఖులు కొందరు సహకరిస్తూ తమను ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొంటున్నారు. సదరు ఎల్ అండ్ టి సంస్థ ప్రతినిధిని వివరణ కోరగా తమ సంస్థలో పనిచేస్తున్న ఆపరేటర్లకు స్థానికత అనే అంశం లేదని,స్థానికులే పని చేయాలన్న నిబంధన లేదని ఆయన తెలిపారు.

# గిరిజనుల అభివృద్ధి కోసమే ఐటిడిఏలు స్థాపించబడ్డాయి

**-జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్నాయక్..**
**-సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలు గిరిజనుల అభివృద్ధికే పనిచేయాలి**
**-గిరి బిడ్డల అభివృద్ధి బాధ్యత ఐటిడిఏలదే..**
**-మారుమూల గిరిజన గ్రామాలలో విద్య, వైద్యం రహదారుల సౌకర్యం తప్పనిసరి**
**-ట్రై కార్ పథకం లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి**
**-గిరిజ హాస్టల్లను గురుకులాలుగా మార్చి అన్ని వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి...**
**-ఎస్సి, ఎస్టి, విద్యార్థులకు ప్రవేశ పరీక్షల తో సంబంధం లేకుండ సీటు కేటాయించాలి**





భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)- ఏజెన్సీ గిరిజనుల అభివృద్దే ధ్యేయంగా పనిచేయడానికి సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలు స్థాపించబడ్డాయని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. ఆదివాసి గిరిజన కుటుంబాలు వారి పిల్లల విద్యా, వైద్యం అభివృద్ధి,గిరిజన రైతుల అభివృద్ధి లక్ష్యంగా ఐటీడీఏలు పనిచేస్తూ గిరిజనులను అభివృద్ధి దిశగా తీసుకువెళ్లే బాధ్యత ఐటీడీఏ లదేనని, గిరిజనుల కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు విద్యా, వైద్యం పై వారికి అందే విధముగా అధికారులు బాధ్యత కలిగి పని చేయాలని ఆయన అన్నారు. శనివారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజనులకు రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలో పరిష్కారం కాని సమస్యలు పరిష్కరించడానికి ప్రధానమంత్రి మోడీ షెడ్యూల్డ్ తెగల జాతుల అభివృద్ధి మేరకు జాతీయ కమిషన్ కమిటీ సభ్యులుగా తనను నియమించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఆదివాసి గిరిజనులకు సంబంధించిన సమస్యలు తప్పనిసరిగా పరిష్కరిస్తానని, ఎస్టీ కమిషన్ గురించి మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజనులకు తప్పనిసరిగా నేటి యువత తెలియజేయాలని ఆయన సూచించారు. ఐటిడిఏ ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనుల సంక్షేమం కొరకే ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా గిరిజన గ్రామాలలో విద్యా, వైద్యం రహదారి సౌకర్యం తప్పనిసరిగా ఉండేలా ఐటిడిఏ అధికారులు చర్యలు చేపట్టాలని, భూ సమస్యలు , వ్యక్తిగత సమస్యలు ఏ సమస్యలు పెండింగ్ ఉన్న వాటిని ప్రతిపాదనలు తయారుచేసి పది రోజుల్లో నివేదిక అందజేయాలని ఐటీడీఏ అధికారులకు ఆదేశించారు.గిరిజన హాస్టల్ లను గురుకులాలుగా మార్చి సౌకర్యాలు కల్పించాలని, ఎస్సీ ఎస్టీ విద్యార్థులు అడిగిన చోట్ల ప్రవేశ పరీక్షలతో సంబంధం లేకుండ సీట్లు కేటాయించాలని తెలిపారు. గిరిజనులకు పోడు పట్టాలు , గిరిజన పాఠశాలల్లో సమస్యలు గురించి ఆదివాసి గిరిజన నాయకులు అర్జీలు సమర్పించగా, గిరిజన రైతులకు పోడు పట్టాల విషయమై చర్యలుచేపట్టి గిరిజనుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, కొన్ని ప్రాంతాలలో పోడు సాగు చేస్తున్న గిరిజన రైతులకు పట్టాలు ఇప్పించి తగు న్యాయం చేయాలని, ట్రైకార్ పథకం లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని, అంగన్వాడీ సెంటర్లలో ఉన్న చిన్నారులకు పౌష్టిక ఆహారం పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, గిరిజన వికాసం పై గిరిజనులలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, పాఠశాలల్లో ఎప్పటికప్పుడు పచ్చదనం పరిశుభ్రత వెల్లివిరిసేలా జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా గిరిజనులకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలియజేశారు. అనంతరం ఐటిడిఏ అధికారులు గిరిజన నాయకులు ఘనంగా సన్మానించారు.. ఎం ఎస్ ఎం ఈ యూనిట్ మహిళలు తయారుచేసిన సబ్బులు షాంపూలు పరిశీలించి వారి జీవనోపాధికి తప్పనిసరిగా కృషి చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రైకర్ జిఎం శంకర్రావు, ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, ఆర్డీవో దామోదర్ రావు,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, గురుకులం ఆర్సిఓ వెంకటేశ్వరరాజు, అగ్రికల్చర్ ఏడి భాస్కర్, డిటిఆర్ఓ ఎఫ్ఆర్ శ్రీనివాస్,ఎస్.ఓ సురేష్ బాబు, డిఎంహెచ్ఓ భాస్కర్, ఐటీడీఏ విభాగంలోని అధికారులు సిబ్బంది ఆదివాసి జాతీయ నాయకులు గుండు శరత్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం పట్టణాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలి

**-భద్రాచలంలో పర్యటించిన జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్**
**- ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ల కొరతను వెంటనే భర్తీ చేయాలి..**
**- ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ల కాళీ పోస్టులను భర్తీ చేయాలి..**
**-భద్రాచలం పట్టణ అభివృద్ధిపై వివరించిన బిజెపి పార్టీ నాయకులు..**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)- షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ శనివారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. భద్రాచలం విచ్చేసిన ఆయనను భద్రాచలం బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం లో షెడ్యూల్డ్ తెగల ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలతో పాటు భద్రాచల ప్రాంతం అభివృద్ధిపై ఆయనకు వివరించారు.. నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన ఉన్న భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లు వైద్య సిబ్బంది కొరతతో ఆదివాసి ప్రాంతమైన ఆదివాసీలకు వైద్యం అందక గిరి బిడ్డలు అవస్థలు పడుతు ప్రాణాలు కోల్పోతున్నారని, సామాన్య ప్రజలు కార్పొరేటు వైద్యశాలలో వైద్యం చేయించుకోలేకపోతున్నారని కనుక భద్రాచలం ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక వసతులు, సిబ్బంది కొరతను స్థానిక ఐటీడీఏ చొరవ తో ఖాళీ గా ఉన్న వైద్యుల పోస్టులు భర్తీ చేయాలని ఆయనకు తెలియజేశారు.. ఆదివాసీలు ఎక్కువగా ఉన్న భద్రాచల పట్టణాన్ని అన్ని విధాల ఆదుకోవాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మారావు, భద్రాచలం మండలం పార్టీ అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్రావు, సీనియర్ నాయకులు నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శి చెలుబోయిన వెంకన్న. సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు. పీసీ కేశవ్. మండల ఉపాధ్యక్షులు అల్లాడి వెంకట సుబ్బారావు. సూరత్ సుదర్శన్. దేవరపల్లి వెంకటేశ్వర్లు. కెల్లా అప్పారావు. పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులపై దాడులను ఆపాలి

-గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల కమిటీ



గుండాల, సూర్య (మేజర్న్యూస్)- గ్రామీణ వైద్యులపై ఐఎంఏ దాడులను ఆపాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కి వినతి పత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గత 30సంవత్సరాల నుండి గ్రామీణ వైద్యం చేసుకుంటూ ఆదివాసి ప్రజలతో మమేకమై సహజీవనం చేస్తూ కుటుంబ పోషణ గడుపుకుంటూ చాలీచాలని బ్రతుకులతో జీవన పోరాటం చేస్తున్న తమపై ఐఎంఏ దాడులు చేయడం సరికాదని ప్రభుత్వంతో చర్చించి తమపై దాడులను ఆపాలని వేడుకున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున గత ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో గ్రామీణ వైద్యులకు ఇచ్చినటువంటి ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్స్ ఇవ్వవలసిందిగా మంత్రిని కోరడం జరిగింది.దీనికి మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి త్వరలో సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గొల్లపల్లి రమేష్, కార్యదర్శి నవీన్, ఉపాధ్యక్షులు సోలం సతీష్, ప్రచార కార్యదర్శి చెన్న రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు టీ రాము, మహమూద్, రాములు, సత్యం, భాస్కర్,మండల కమిటీ సభ్యులునారాయణ, నాగరాజు, రాంబాబు, బాలు, విజయ్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలపై ఎమ్మెల్యేలు స్పందించాలి

-డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హరికృష్ణ

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - అంగన్వాడీ టీచర్లు హెల్పర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచే విషయం పెన్షన్ విషయం ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం రూ 18వేలు వేతనం అమలు తదితర సమస్యలపై జిల్లాలో ఉన్న ఐదుగురు ఎమ్మెల్యేలు స్పందించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హరికృష్ణ డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగుతున్న అంగన్వాడీ టీచర్లు హెల్పర్ల రిలే నిరాహార దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు అందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఐసిడిఎస్ శాఖ మంత్రి సీతక్క రాష్ట్ర ఐసిడిఎస్ అధికారులకు లేఖలు రాసి ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలందరూ జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు చేస్తున్న న్యాయమైన పోరాటానికి బహిరంగ మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్ల వద్దకు వచ్చి పోరాటానికి మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఎమ్మెల్యేలు గెలిచిన తర్వాత ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. టీచర్ కు రూ 2 లక్షలు, హెల్పర్ కు రూ 1లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేస్తామని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క అందుకు విరుద్ధంగా జీవో నెంబర్ 10 ఎలా విడుదల చేశారని ప్రశ్నించారు. బలవంతంగా రిటైర్మెంట్ చేసే ప్రక్రియను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు రిటైర్ అవుతున్న టీచర్లు హెల్పర్లకు పెన్షన్ పంపిణీ చేయాలని కనీస పెన్షన్ రూ 8వేలుగా నిర్ణయించాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఎన్నికల ముగిసిన తర్వాత కార్మికుల సమస్యల గురించి గెలిచిన ఎమ్మెల్యేలు కానీ మంత్రులు కానీ మాటలు చెబుతున్నారని తప్ప ఆచరణలో ఒక్క సమస్య కూడా పరిష్కారం చేయటం లేదని సిఐటియు పేర్కొన్నది. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించాలని జీవో నెంబర్ 10ని సవరించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. యువజన సంఘం నుండి తమ సంపూర్ణ మద్దతు పోరాటానికి ఉంటదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి జి పద్మ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏం విజయశీల, అంగన్వాడి జిల్లా నాయకులు కృష్ణవేణి, లక్ష్మి, రిటర్మెంట్ అయ్యే వారు ఆర్ కే ఎం లక్ష్మి, శాంతమ్మ దేవులి. ఎల్లమ్మ, భాగ్యమ్మ, లక్ష్మి, సాయమ్మ, అనసూర్య, తదితరులు పాల్గొన్నారు.



# నవభారత్, కెటిపిఎస్ లో గిరిజనులకే అవకాశం ఇవ్వాలి



**–జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్**

పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్) – ఏజెన్సీ ఏరియాలో ప్రభుత్వం, ప్రైవేటు రంగాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు తప్పనిసరిగా గిరిజనులై ఉండాలని, సంస్థ యజమానులు అధిక ప్రాధాన్యత గిరిజనులకు ఇచ్చి వారి కుటుంబాలకు ఆసరా కల్పించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు.శనివారం నవభారత్, కేటిపిఎస్ ప్లాంట్ కాన్ఫరెన్స్ హాలులో నవభారత్, కేటీపీఎస్ సంస్థలో పనిచేసే ఉద్యోగులు, కార్మికుల సమస్యల గురించి సంస్థ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవభారత్, కెటిపిఎస్ లో పనిచేసే సిబ్బంది తెలంగాణ వారై ఉండి అందులో ఎక్కువ శాతం గిరిజనులకే అవకాశం ఇవ్వాలని, వారు పనిచేసే చోట తప్పనిసరిగా మేనేజ్మెంట్ సక్రమంగా వేతనాలు, వారికి అనేక సదుపాయాలు కల్పించాలని, చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని క్యాడర్ వాళ్లకి సమానంగా సదుపాయాలు కల్పించాలన్నారు. నవభారత్ , కేటీపీఎస్ సంస్థ నిర్మాణం సమయంలో చుట్టుపక్కల నష్టపోయిన వారికి తప్పనిసరిగా ఉపాధి అవకాశాలు కల్పించాలని, ముఖ్యంగా లోకల్ గా ఉన్న నిరుద్యోగ గిరిజన యువకులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. మారుమూల ప్రాంతంలో అధీను గిరిజన ఏజెన్సీ ఏరియాలో నవభారత్, కేటీపీఎస్ నిర్మాణం చేపట్టడం వలన ఎంతో మందికి జీవనాధారం కల్పించడం సంతోషకరమైన విషయమే కానీ, దాంట్లో పనిచేసే వర్కర్లతో మొదలుకొని అధికారుల వరకు గిరిజనులు మాత్రం తప్పనిసరిగా ఉండాలని, పనిచేసే కార్మికులలో తప్పనిసరిగా యూనియన్ ఉండేలా చూడాలన్నారు. ఏజెన్సీ ఏరియాలో 1/70 యాక్ట్ ప్రకారం గిరిజన గ్రామాలలో ప్రతి గిరిజన కుటుంబాలకు ఉద్యోగాలపరంగా అవకాశం ఇచ్చే విధంగా కృషి చేస్తానని, నవభారత్ సంస్థ, కేటీపీఎస్ సంస్థల వల్ల ఇబ్బందులు పడేది గిరిజనులు, గిరిజన కుటుంబాలు, రైతులు మాత్రమేనని, వారికి భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు రాకుండా తప్పనిసరిగా గిరిజనులు నవభారత్ సంస్థ, కేటీపీఎస్ లలో నియామకం అయ్యేలా చర్యలు చేపడతానని, సంస్థలో పనిచేసే వర్కర్లను వారి ప్రతిభను బట్టి, చదువును బట్టి మూడు సంవత్సరాలకు ఒకసారి ప్రమోషన్స్, ట్రాన్స్ఫర్స్ తప్పనిసరిగా చేపట్టాలని అన్నారు. కేటీపీఎస్ ద్వారా సరఫరా అయ్యే విద్యుత్ గిరిజన గ్రామాలలోని గిరిజన రైతులకు కానీ మారుమూల గిరిజన ప్రాంతాలలోని గ్రామాలలో నిరంతరంగ విద్యుత్ సరఫరా అయ్యేవిధంగా సంబంధిత లైన్మెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, కరెంటు గురించి ఎవరైనా సమస్య ఉందని తెలియజేస్తే వెంటనే పరిష్కరించాలని అన్నారు. అనంతరం నవభారత్ సంస్థ ద్వారా గ్రామాలలో చేపడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల గురించి, కేటీపీఎస్ లో 2449 మంది వివిధ క్యాటగిరి హోదాలలో పనిచేస్తున్నారని, అందులో ఇంజనీరింగ్ అకౌంట్స్ సర్వీసులో 59 మంది గిరిజనులు, 466 మంది గిరిజనేతరులు, మానిటరింగ్ సర్వీసులో 233 మంది గిరిజనులు , 312 మంది గిరిజనేతరులు, ఆర్టీసీయన్ స్టాఫ్ 793 మంది గిరిజనులు, 586 మంది గిరిజనేతరులు పనిచేస్తున్నారని ఎస్టీ కమిషన్ జాటోత్ హుస్సేన్ నాయక్ కు పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం గిరిజన ఉద్యోగుల సంఘ భవనంలో ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ త్ హుస్సేన్ నాయకును సంస్థ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ట్రై కార్ జిఎం శంకర్రావు, నవభారత్ సంస్థ సిఎండి శరత్ బాబు, జిఎం రాజేశ్వరరావు, కేటిపిఎస్‌సీ ఈ ప్రభాకర్ రావు ,శ్రీనివాసరావు,ఆర్డిఓ మధుసూదన్, తాసిల్దార్ వివేక్, లైజన్ ఆఫీసర్ చంద్రమోహన్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, నరసింహారావు, సర్వేశ్వర్ దొర, రాందాస్, మంగీలాల్,వివిధ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ సిబ్బంది దాడుల నుండి కాపాడండి

**– 50 ఏళ్లుగా సేద్యం చేసుకుంటున్న మా భూమిపై పెత్తనం చెలాయిస్తున్నారు**

**– ప్రభుత్వం పట్టించుకోకపోతే ఆత్మహత్యే శరణ్యం**





ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– రెక్కలు ముక్కలు చేసుకుని గత 50 ఏళ్లుగా సేద్యం చేసుకుని బతుకుతున్న తమ భూములపై ఫారెస్ట్ అధికారులు దాడులు చేస్తున్నారని ఇల్లందు మండలం బొంబాయి తండాకు చెందిన పలు కుటుంబాలు ఆరోపించాయి. శనివారం బొంబాయి తండాలో జరిగిన విలేకరుల సమావేశంలో బాధితులైన బానోత్ సునీత భానోత్, వెంకటేశ్వర్లు, బానోత్ శ్రీనివాస్ లు మాట్లాడారు. పట్టాలు ఉండి రైతు బంధు తీసుకుంటున్న మా భూమిలో ఫారెస్ట్ అధికారులు ట్రెంచ్ తవ్వి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తమ తండ్రికి ఐదుగురు కుమారులమని, అందరికీ భూమి పంచి ఇచ్చారని, సేద్యం చేసుకుంటూ బతుకుతున్న భూముల్లో అక్రమంగా ఫారెస్ట్ అధికారులు చెట్లు నాటారని వారు పేర్కొన్నారు. ఈ విషయమై గతంలో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఆర్డీవోలకు ఫిర్యాదు చేశామని, ఇటీవల ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఫిర్యాదు చేయగా సేద్యం చేసుకుని పంటలు పండించుకోమని చెప్పారని, అయినా ఆటవిశాఖ ఉన్నతాధికారు ఎమ్మెల్యే మాటలను లెక్క చేయకుండా దాడులు నిర్వహించడం హేయమైన చర్య అని వారు ఆరోపించారు.

–సెక్షన్ ఆఫీసర్ , బీట్ ఆఫీసర్ లు వేధిస్తున్నారు

ఇల్లందు మండలం బొంబాయి తండా సెక్షన్ ఆఫీసర్ సురేష్, బీట్ ఆఫీసర్ శ్రీవిద్య తమను ప్రతిరోజు మానసికంగా వేధిస్తున్నారని బాధితులు ఆరోపించారు. ఎంత ప్రాదే యపడినప్పటికీ వినకుండా దౌర్జన్యంగా ట్రెంచ్ తవ్వి మొక్కలు నాటారని వారన్నారు. పొలం పనులు చేసుకుంటూ ఉండగా అడ్డు తగిలి వేధిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తమకు న్యాయం జరిపించాలని లేనిచో ఆత్మహత్య చేసుకోవడం తప్ప వేరే మార్గం లేదని వారన్నారు.

# రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి



టేకులపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)–సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర నాయకులు భూక్య రవి రాథోడ్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్ అన్నారు.శనివారం టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ కరపత్రాలను రాష్ట్ర నాయకులు భూక్య రవి రాథోడ్ నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సేవాలాల్ సేన త్రిసభ్య కమిటీ ఆదేశానుసారం ఆగస్టు 9న జరుగు ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని సేవాలాల్ సేన సైనికులు, అనుబంధ సంఘ నాయకులు, మేధావులకు పిలుపు నిచ్చారు .బంజారా జాతి కోల్పోతున్న సంప్రదాయ సంస్కృతిని పరిరక్షిస్తూ గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు మరియు జాతి మనుగడతో పాటు రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సేవాలాల్ సేన పనిచేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీలను వెంటనే అమలు చేయాలని, గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. 10% గిరిజన రిజర్వేషన్ పెంపు జి ఓ 33కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాలలో అమలు చేయాలిని, ఏజెన్సీ ప్రాంతంలో జిఓ నెం 3 ను పునరుద్ధరించి కొనసాగించాలి, నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామ పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని, తండా అభివృద్ధి బోర్డ్ ఏర్పాటు చేయాలని, పంచాయతీ పరిధిలో అన్ని శాఖల ఉద్యోగాలు గిరిజనులచే భర్తీ చేయాలని, మైదాన ప్రాంత గిరిజనుల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక ఎస్టి కమిషన్, ట్రైబల్ అడ్వైజర్ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాలను గౌరవించి మంత్రి పదవి కేటాయించి నామినేటెడ్ పదవులలో సముచిత స్థానాన్ని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు టేకులపల్లి మండల అధ్యక్షులు బానోతు నాగరాజు నాయక్ ,జిల్లా నాయకులు గణేష్ నాయక్, హరికిషన్ నాయక్, దల్ సింగ్ నాయక్, వాసు నాయక్, పరశురాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి ని కలిసిన మొండి కుంట కాంగ్రెస్ నాయకులు


అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్)– హైద్రాబాద్ జూబ్లీహిల్స్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రెవెన్యూ,గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు, తుల్లూరి బ్రహ్మన్న లను నెల్లిపాక సొసైటీ ఛైర్మెన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి, మొండికుంట ఎంపిటిసి కమటం నరేష్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసారు. వారితో పాటు నాయకులు సుతరపు రంగయ్య ,పగిడిపల్లి కుమార్ ఉన్నారు.



# తుమ్మల మార్క్

- ఆయన మాటే ఒక శాసనం.
- శంకుస్థాపనలు... ప్రారంభోత్సవాలు చేసిన ఘనత మంత్రి తుమ్మల దే
- అభివృద్ధి పనుల కోసం పరుగులు పెట్టించే నేతగా మంత్రి తుమ్మల కి పేరు.
- జలాశయాలు, రహదారులు అభివృద్ధిలో తుమ్మలదే పైచేయి
- ఆయన మాటిచ్చి డాంటే ఆ మాటకు తిరుగుండదనేది నగ్నసత్యం..





**ఖమ్మం, సూర్య బ్యూరో :** ఆయన ఇచ్చినహామీలను అమలు చేసేందుకు నిరంతరం పరితపిస్తూ ఒక్కొక్కటి అమలుకు శ్రీకారం చుడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన మార్క్ చూపించి నాటి నుంచి నేటి వరకు ఆయన ఎక్కడుంటే అక్కడ అభివృద్ధి అనేది నానుడి... ఉమ్మడి రాష్ట్రంలో తుమ్మల వేసిన శిలాఫలకాలు అందరికి కన్పిస్తుంటాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాయకన్‌గూడెం నుంచి మొదలుకుంటే వాజేడు, వెంకటాపురం వరకు తుమ్మల చేసిన అభివృద్ధిని అధికారంలో ఉన్నా ప్రతి పక్షంలో ఉన్నా ప్రజలకు ఉపయోగపడేలా చేసిన కార్యక్రమాలే ఈ స్థాయికి తీసుకొచ్చాయి. నాకు గెలుపోటములు కాదు.. నేను చేసిన అభివృద్దే అందరికి ఆదర్శమంటూ తుమ్మల నాగేశ్వరరావు సభలు, సమావేశాల్లో నిత్యం చెప్తున్నా మాటలివి. మీరు సొంత పనులు కాదు.. ప్రజలకు ఉపయోగపడేపనులు సూచించండి.. అవి అందరికి గుర్తు ఉంటాయి.. అందరికి ఉపయోగపడుతాయంటూ నలుగురికి మంచి చేసేలా చూస్తుంటారు.

### ఉమ్మడి రాష్ట్రంలో తుమ్మల మార్క్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తుమ్మల నాగేశ్వరరావు చిన్న నీటిపారుదల, భారీ నీటిపారుదల, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖామంత్రిగా పని చేశారు. నాడు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఉన్న సమయాల్లో ఉమ్మడి రాష్ట్రంలోనే తుమ్మల మంచి పేరు సంపాదించారు. అనుకున్న పని పూర్తి అయ్యే వరకు అధికారులను పరుగులు పెట్టించే పని రాక్షసుడిగా ప్రఖ్యాతి గాంచిన మంత్రి తుమ్మల. తుమ్మల నాగేశ్వరరావు క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలకు ఎంత వరకు సేవ చేయాలో... ఎంత వరకు ఉపయోగపడగలవచ్చు.. అనే అంశాలను భేరిజు వేసుకొని అప్పటి పరిస్థితులకు తగ్గట్టుగా పనులు చేపించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ముగ్గురు ముఖ్యమంత్రుల వద్ద పని రాక్షసుడిగా పేరు తెచ్చుకున్న రాజకీయ చాణక్యుడు మంత్రి తుమ్మల. తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి రాష్ట్రంలోనే జలాశయాలు, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, ప్రాజెక్టల రూపకల్పనలో కీలకంగా వ్యవహరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏ ప్రాంతానికి వెళ్ళిన ప్రస్తుతం కూడా తుమ్మల నాగేశ్వరరావు చేసిన అభివృద్ధి శిలాఫలకాలే దర్శనమిస్తూ అభివృద్ధిని సూచిస్తున్నాయి. ముగ్గురు ముఖ్యమంత్రుల వద్ద మెచ్చిన నేతగా సామాన్యుడికి అందుబాటులో ఉండటంతో సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం కృషి చేసిన నేతల్లో తుమ్మల కి పెద్దపీఠ ఉంది.. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంలో అగ్రికల్చర్, కో ఆపరేటివ్, మార్కెటింగ్ అండ్ హ్యాండ్లుమ్స్ అండ్ టెక్స్టైల్స్ మంత్రిగా కొనసాగుతూ అభివృద్ధిలో జిల్లాను ముందుంచటంలో తన పాత్ర కీలకం.

### రాష్ట్ర విభజన అయినా...

రాష్ట్ర విభజన తర్వాత కూడా తుమ్మల నాగేశ్వరరావు తన చాతుర్యతతో జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టించగలిగాడు. రాష్ట్ర విభజన తర్వాత 2014వ సంవత్సరంలో సారపాక%-% భద్రాచలంను అనుసంధానం చేస్తూ నిర్మించతలపెట్టిన బ్రిడ్జికి తుమ్మల నాగేశ్వరరావు వివిధ మంత్రులతో కలిసి శంకుస్థాపన చేయగా.. ఆ తర్వాత వివిధ కారణాలతో ఆ పనులను చేపించిన వారే కరువయ్యారు.. 2024వ సంవత్సరంలో తుమ్మల నాగేశ్వరరావు మంత్రి అయిన ఆ పనులను వేగవంతం చేపించి పదేళ్ల తర్వాత బ్రిడ్జిని ప్రారంభోత్సవం చేసేలా చేసిన ఘనత కూడా తుమ్మల కే దక్కింది.

### ఉమ్మడి జిల్లాలో తుమ్మల

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారంపై నిరంతరం శ్రమించే వ్యక్తిగా తుమ్మల నాగేశ్వరరావుకు పేరుంది. ఆయన చేసిన అభివృద్ధిని అంత ఇంత కాదు...గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి పనులు చేసి ఔరా అన్పించారు. సుధీర్ఘకాలం మంత్రిగా పని చేసిన ఆయన ఏజన్సీ ప్రాంతంలో సైతం అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనటం నాడు పెద్ద చర్చనీయాంశంగా ఉండేది. అలాంటి ఏజన్సీ ప్రాంతవాసులు కూడా ప్రస్తుతం రాష్ట్రాలు, జిల్లాలు విభజన అయినా... తుమ్మల చేసిన అభివృద్ధి ఇది అని గర్వంగా చెప్పుకునే స్థాయిలో నిలిచిన వ్యక్తిగా తుమ్మల నాగేశ్వరరావు కి పేరుంది...

### మంత్రి తుమ్మల చిరకాల కోరిక....

భక్తరామదాసు ప్రాజెక్ట్ ద్వారా వేల ఎకరాల్లో పంటలు పండి రైతాంగం ఆనందంగా ఉంటున్న క్రమంలోనే సీతారామ ప్రాజెక్ట్‌తో తన కల సాకారం చేసుకోవాలన్నది తుమ్మల నాగేశ్వరరావు. 2014లో మంత్రిగా ఉన్న సమయంలో నాటి ముఖ్యమంత్రితో కలిసి సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేసి తన కల సాకారం చేసుకోవాలన్నదే తన లక్ష్యంమని, ఈ ప్రాజెక్ట ద్వారా వేలాది మంది ఎకరాల్లో పంటలు పండే అవకాశం ఉండగా... వందలాది మంది రైతులు ఆనందంతో ఉండే అవకాశం ఉండగా..ఆ ప్రాంతమంతా సస్యశ్యామలం కానున్నదనేది తుమ్మల కోరిక. అయితే తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా ఉన్న సమయంలో పనులు వేగంగా జరగ్గా... ఆ తర్వాత ఆ ప్రాజెక్ట్‌ను పట్టించుకున్న నాదుడు లేడు. 2024వ సంవత్సరంలో మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తుమ్మల నాగేశ్వరరావు . తన కోరికను నెరవేరాలనుకునే లక్ష్యంతో.. తక్షణమే సీతారామ ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లతో సమీక్షలు, సమావేశాలు నిర్వహించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలమేరకు అధికార యంత్రాంగం క్షేత్రస్థాయికి కదిలి.. పనులు ముగింపు దశకు తీసుకొని రావటంతో కీలకపాత్ర పోషించారు.

### ట్రయల్ రన్‌తో తుమ్మల ఆనందం

ఇటీవల సీతారామ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ వేసిన సందర్భంలో తుమ్మల నాగేశ్వరరావు తన ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. తన ఏకైక కోరిక ఒక్కటేనని... నేను చేసే అభివృద్ధి మీకు ... మీ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాలనే ఉద్దేశ్యం తనదని... మీరు ఈ ప్రాజెక్ట్ కింద పంటలు సాగు చేసుకొని మంచిగా ఉంటే మీ పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుంటారనే ఆశాభావం తనదన్నారు. మనం చేసే ప్రతి కార్యక్రమం మనతో పాటు మన భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉంటూ అభివృద్ధిలో ముందుండాలనేది తన ఆకాంక్షగా చెప్పుకోచ్చారు. రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మంజిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలన్నదే తన ఏకైక లక్ష్యమంటున్నారు.

### తుమ్మల ముద్ర ఇలా..

ఖమ్మం ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన తుమ్మల నాగేశ్వరరావు. రాష్ట్రమంత్రివర్గంలో వ్యవసాయ శాఖామంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో తుమ్మల నాగేశ్వరరావు అనతికాలంలోనే తన ముద్ర వేశారు.. ఆరు నెలల కాలంలోనే తుమ్మల నాగేశ్వరరావు చేసిన అభివృద్ధి చేసిన ప్రజానీకం తుమ్మలంటేనే అభివృద్ధి అనేది మాటలు కాదు.. చేతలు అని చెప్పుకునే స్థాయికి తీసుకొచ్చారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### 6.8కోట్ల పనులిలా...

మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు 8.8కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు ఆరు నెలల్లోనే జిల్లాకు తీసుకొని రాగలిగారు. ఐటీహబ్ నుంచి సీఆర్‌జి టవర్స్ వరకు వర్షపు నీరు వెళ్ళేందుకు డ్రైనేజీ నిర్మాణం కోసం 2కోట్ల రూపాయలను మంజూరు చేశారు. డంపింగ్ యార్డుకు వెళ్ళేందుకు రహదారి నిర్మాణం కోసం 1.15కోట్ల రూపాయలు, 18వ డివిజన్‌లోని శ్రీరామ్‌హిల్స్ వెనుకభాగం వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు 1.35కోట్లతో రూపాయలతో డ్రైనేజీని నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. 33వ డివిజన్‌లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా, సీసీ రోడ్ల నిర్మాణానిక 35లక్షల రూపాయలను మంజూరయ్యాయి. 35వ డివిజన్‌లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ నిర్మాణానికి 1.95కోట్ల రూపా యలు మంజూరయ్యాయి.

### ఔటర్‌రింగ్ రోడ్‌కు 125కోట్లు

ఖమ్మం - కురవి జాతీయ రహదారి, నాగపూర్ - అమరావతి రహదారులను అనుసంధానం చేస్తే ఖమ్మంకు ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పడనున్నది. ఇప్పటికే ఖమ్మం జిల్లాలో వివిధ జాతీయ రహదారులు నిర్మాణం జరుగుతుండగా...ఆయా ప్రాంతాల్లో రింగ్ రోడ్‌కు అవసరమైన పనులు సైతం జరుగుతున్నాయి. ఖమ్మం - కురవి, నాగపూర్ - అమరావతి రహదారులను ఖమ్మం రూరల్ మండలం కాజిరాజుగూడెం నుంచి కామంచికల్ వరకు 7కిలోమీటర్ల దూరం వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం చేస్తే ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పడనున్నది. ఇందుకోసం 125కోట్లను రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు మంజూరు చేసేలా చేశారు. ఈ నిధులతో పనులు పూర్తయితే ఖమ్మం ప్రజలు ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ఔటర్ రింగ్ రోడ్ కల నెరవేరనున్నది.











## మందడపు రామారావుని పరామర్శించిన పోటు ప్రసాద్



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని మల్లారం గ్రామం లో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మందడపు రామారావు కిడ్నీ సమస్య బాధపడుతున్న మందడపు రామారావు ని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరావు ఏనుగు వెంకటేశ్వరావు తోట రామాంజనేయులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ సిపిఐ మధిర మండల సహాయ కార్యదర్శి చావ మురళీకృష్ణ ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు సట్టు అశోక్ కర్నాటి కోటేశ్వరరావు నరేంద్ర సాయి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాప్‌లపై సివిల్ సప్లై అధికారుల దాడులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** రేషన్ డీలర్లే రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని సర్వత్ర వినిపించడంతో రేషన్ డీలర్ల షాపులపై సివిల్ సప్లై అధికారులు కొరడా జరిపించారు. శనివారం జిల్లా పౌర సరఫరా శాఖ అధికారులు పెనుబల్లి మండలంలో రేషన్ షాపులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా సివిల్ సప్లై అధికారి చందన్ కుమార్ ఆధ్వర్యంలో టేకులపల్లి, ఏరుగట్ల, రామచంద్రపురం రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. పెనుబల్లి మండలంలోని ఆంధ్ర ప్రాంత సరిహద్దు చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీ చేపట్టారు. అలాగే కోళ్ల ఫారాలు, రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారన్న అనుమానిత ఇళ్లలో సోదాలు నిర్వహించారు. అక్రమంగా బియ్యాన్ని నిల్వ ఉంచిన, అక్రమ రవాణా చేసిన ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని చౌక ధరల దుకాణాల యజమానులకు డిఎస్ఓ చందన్ కుమార్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో డిటిసి సత్యనారాయణ, సి ఎస్ ఆర్ ఐ కిరణ్ పాల్గొన్నారు. ఈ తనికీలలో ఎటువంటి అక్రమ రేషన్ బియ్యం దొరకపోవడం కోసమేరుపు.

## మహాత్మజ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ ఎదురు : పేరెంట్స్ రాస్తారోకో చేశారు





**వైరా.సూర్యమేజర్ న్యూస్ :** వైరా మండలం రెబ్బవరం గ్రామం లో మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని విద్యార్థి తల్లిదండ్రులు ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు భవనంలో మౌలిక వసతులు లేక ఇరుకు గదుల్లోనే ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్ డార్మెటరీ డైనింగ్ హాల్ మౌలిక వసతులు లేక అవస్థల కు గురవుతున్నారని తెలిపారు 300 మంది విద్యార్థులకు సరిపడే భవనాన్ని రెండు స్కూళ్లను కలిపి 800 మంది విద్యార్థులు కు ఒక్కటే భవనం ఎలా సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులు కు టాయిలెట్స్ బాత్రూమ్స్ ఎక్కువ మొత్తంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు విద్యార్థులకు సరిపడా మెనూ ప్రకారం భోజనం స్నాక్స్ అందజేయాలని కోరారు.

# స్టాఫ్ నర్సు నిర్లక్ష్యం పురిటి బిడ్డ బలి



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ న్యూస్ :** మరికొద్ది నిమిషాల్లో బాహ్య ప్రపంచంలోకి అడుగుతాను అనుకున్న ఓ బిడ్డ కొంతమంది నిర్లక్ష్యానికి అనంత లోకాలకు చేరింది. తన మరో రూపాన్ని ఎంతో ప్రేమగా తన గర్భంలో నవ మాసాలు మోసిన తల్లి ఆశ స్టాఫ్ నర్స్ బాధ్యతారాహిత్యంతో కళ్ళముందే ఆవిరి అయ్యింది.తల్లి నవ మాసాలు తన గర్భంలో పెంచుకున్న పసి బాలుడుని నిర్లక్ష్యపు వైద్యం బలిగొంది.నొప్పులతో పురుడు పోసుకోవాల్సిన గర్భిణీకి సగం డెలివరీ చేసి వైద్యుడు, సిబ్బంది చేతులెత్తేశారు.దీంతో అభం శుభం తెలియని ముక్కు పచ్చలారని బాలుడు ఉమ్మనీరు తాగి మృతి చెందాడు.ఈ ఘటనపై గర్భిణీ బంధువులు వైద్యుడిని నిలదీయగా పురుడు పోసే సమయంలో చిన్నారులు చనిపోవడం సహజమని చెప్పటం విశేషం.స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చోటు చేసుకున్న ఈ హృదయ విదారక సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన గర్భిణీ మహిళ దడిపల్లి లావణ్య తనకు డెలివరీ డేట్ కావడంతో శుక్రవారం ఉదయం 10 గంటలకు తల్లాడ లోని పీహెచ్‌సీకి వెళ్ళింది.అయితే తల్లాడ పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ రత్న మనోహర్ శుక్రవారం తన విధులకు సెలవు పెట్టడంతో అన్నారుగూడెం పల్లె దవాఖాన వైద్యుడు వై.గోపి తల్లాడ పీహెచ్సీలో ఇన్చార్జి బాధ్యతలు నిర్వహించారు.గర్భిణీ లావణ్యకు శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో ఆ సమయంలో లావణ్య భర్త అశోక్ స్టాఫ్ నర్స్ కళావతి వద్దకు వెళ్లి విషయాన్ని చెప్పాడు.అయితే సెల్ ఫోన్‌లో రీల్స్ చూసుకుంటున్న కళావతి పురిటి నొప్పులు అలానే వస్తాయని,మరో రెండు గంటలు నొప్పులు రావాల్సి ఉంటుందని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పింది.గర్భిణీ మహిళకు పురిటి నొప్పులు వస్తుంటే సెల్ ఫోన్‌లో రీల్స్ చూసుకుంటూ స్టాఫ్ నర్స్ నిర్లక్ష్యంగా వ్యవహరించి కాలయాపన చేశారని బాధితుడు ఆరోపించారు.ఆ తర్వాత అన్నారుగూడెం నుంచి తల్లాడ పీహెచ్‌సీకి వచ్చిన వైద్యుడు గోపి తమ సిబ్బందితో కలిసి లావణ్యకు డెలివరీ చేసేందుకు ప్రయత్నించారు.ఆ సమయంలో బాలుని తలభాగం కొంతమేరకే బయటకు వచ్చి,మిగిలిన భాగం బాలుడు బయటికి రాకపోవడంతో పాటు లావణ్య పల్స్ రేటు పడిపోయింది.దీంతో వెంటనే వైద్యుడు గోపి సగం పురుడు పోసిన మహిళను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని ఆమె బంధువులకు తెలిపాడని వారు అన్నారు.దీంతో గర్భిణీ మహిళ భర్త అశోక్ తో పాటు వారి బంధువులు ఆసుపత్రిలో ఆందోళన చేశారు.అదే సమయంలో పీహెచ్‌సీ పక్కనే ఉన్న 108 వాహనంలో ప్రమాదకరంగా ఉన్న గర్భిణీ మహిళను ఖమ్మం తరలించాలని ఆ సిబ్బందిని లావణ్య బంధువులు వేడుకున్నారు.అయితే 108 వాహన సిబ్బంది ఇది క్రిటికల్ కేస్ అని తాము తీసుకపోలేమని చేతులెత్తేయటం గమనార్హం. గర్భిణీ మహిళ బంధువులు ఆందోళన చేస్తుండటంతో వైద్యుడు వై.గోపి సగభాగం బయటికి వచ్చిన బాలుడిని బలవంతంగా బయటికి తీశారు.అప్పటికే ఉమ్మనీరు తాగిన బాలుడు మృతి చెందటం జరిగిందని వారు తెలిపారు.అనంతరం అపస్మారక స్థితికి వెళ్లిన లావణ్యను ఆమె భర్త బంధువులు దిక్కు తోచని స్థితిలో కారులో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే డాక్టర్ నిర్లక్ష్యపు వ్యవహారంపై బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.ఆ సమయంలో డాక్టర్ గోపి మాట్లాడుతూ తాను చాలా డెలివరీలు చేశానని, చిన్నారులు ఇలా చనిపోవడం సహజమని చెప్పటం విశేషం. ఇదిలా ఉంటే లావణ్య కుటుంబ సభ్యులు ఆందోళన చేసే సమయంలో స్టాఫ్ నర్స్ కళావతి కుమారుడు మండల వైద్యాధికారి కుర్చీలో కూర్చొని హల్‌చల్ చేయటం విశేషం. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేపించుకోవాలని ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు తమ గ్రామానికి వచ్చి బలవంతం చేయటం వల్లే తల్లాడ పీహెచ్‌సీకి గర్భిణీ మహిళ లావణ్యను తీసుకురావడం జరిగిందని,అంతకు ముందు వరకు వైరాలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుందని తెలిపారు.ఇదిలా ఉంటే ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, బాధిత మహిళ బంధువులుతో శనివారం చర్చలు జరిపారు.ప్రస్తుతం ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లావణ్య వైద్య ఖర్చులు భరించటంతో పాటు మరో రూ.10 వేలను నష్టపరిహారంగా ఇచ్చేందుకు వైద్యుడు అంగీకరించటంతో ఈ వ్యవహారం సద్దుమణిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఏది ఏమైనా ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సంఘటనలు జరగటంతో ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజల్లో పూర్తిగా నమ్మకం సన్నగిల్లుతోందని ముక్కుపచలారని కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రొద్దుటూరు గ్రామ వాసి కూరపాటి సుజాతకు అరుదైన గౌరవం

### హైకోర్టులో ప్రాతినిధ్యం వహించేందుకు ప్రభుత్వ ప్లీ డరుగా నియామకం



**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, ప్రొద్దుటూరు గ్రామవాసి కూరపాటి సుజాతకు అరుదైన గౌరవం దక్కింది.హైదరాబాదులో నివాసం ఉంటున్న చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామవాసి కూరపాటి సుజాత ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున హైకోర్టులో ప్రాతినిధ్యం వహించేందుకు 19 మందిని హైకోర్టు ప్రభుత్వ ప్లీడర్ గా నియమిస్తూ ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి ఆర్ తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. వారిలో ప్రొద్దుటూరు గ్రామవాసి కూరపాటి సుజాత ఒకరు. ఆమె విద్యాభ్యాసం ఒకటో తరగతి నుండి ఏడో తరగతి వరకు ప్రొద్దుటూరు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో, ఎనిమిదో తరగతి నాగులవంచ ప్రాథమికోన్నత పాఠశాలలో, తొమ్మిది మరియు పదో తరగతలు ఖమ్మం పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో, ఇంటర్ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, హైదరాబాద్, డిగ్రీ అంబేద్కర్ కళాశాల బాగ్ లింగంపల్లి. ఎల్.ఎల్.బి పాణ నీయ లా కాలేజ్ హైదరాబాదు నందు పూర్తి చేశారు. 1995లో ఎల్ఎల్ బి పూర్తి చేసి, 1996వ సంవత్సరంలో హైకోర్టులో న్యాయవాదిగా వృత్తి ని ప్రారంభించారు. పలు కేసుల పరిష్కారంలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారు. కూరపాటి సుజాత హైకోర్టులో ప్రాతినిధ్యం వహించేందుకు ప్లీడర్ గా నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న తుమ్మల



**సూర్య ప్రతినిధి ఖమ్మం :** నూతన జోష్ ఆలుకాస్ బంగారం షోరూంను వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ పునకోల్లు నీరజ,సాదు రమేష్ రెడ్డి కమర్తపు మురళి తుపాకుల ఏలగొండ స్వామి,మలీదు జగన్,ఖాదర్ బాబా,తాత రఘురాం,సింగు రాజయ్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.. గోపాలపురం,14 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడా శ్రావణ్ అమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్న నగర మేయర్ పునుకొల్లు నీరజ,సాదు రమేష్ రెడ్డి ,గుత్తా వెంకటేశ్వర్ రావు ,కమర్తపు మురళి, తుపాకులు ఏలగొండ స్వామి, మలీదు జగన్,నేరెళ్ల లక్ష్మణరావు,కమతం రామకృష్ణ,తోట ప్రసాద్,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# శ్రీ చైతన్య పాఠశాలలో గ్రీన్ ఇండియా మిషన్ ప్రోగ్రాం






**ఖమ్మం, (సూర్య బ్యూరో) :** నగరంలోని మామిళ్లగుడెం శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మ శ్రీ శ్రీ వనజీవి రామయ్య హాజరయ్యారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చెట్ల ప్రాముఖ్యతను భవిష్యత్ లో వాటి ఆవశ్యకత ను వివరించారు.ఉపాధ్యాయులు ఆయనను శాలువా కప్పి పుష్ప గుచ్చంతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం వ్యాస రచన పోటీల్లో విజేతలకు సర్టిఫికేట్లు బహూకరించారు.అనంతరం విద్యార్థులు రామయ్య పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమం లో సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీ విద్య, అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు, ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, డీన్ సైదుబాబు, ప్రైమరీ ఇంచార్జ్ రేణుక, పిపిటి ఇంచార్జి గీత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేషనల్ యూత్ గేమ్స్ చాంపియన్ షిప్ లో సెలెక్ట్ అయిన వాకదాని సాయి



**ముదిగొండ,సూర్య మేజర్ న్యూస్:** ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య తనయుడు సాయి యాదవ్ నేషనల్ యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ (ఇండియా) 18వ నేషనల్ యూత్ గేమ్స్ చాంపియన్ షిప్ 2024 స్టేట్ లెవల్ కబడ్డీ పోటీలలో సెలెక్ట్ అయ్యి ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు.. మారుమూల గ్రామం ఒక పల్లెటూరు నుంచి నేషనల్ లెవెల్ లో సెలెక్ట్ అవ్వడంతో గ్రామస్తులు, మండల ప్రజలు అభినందిస్తున్నారు. ప్రస్తుతం జూలై 12 నుంచి 16 వరకు గోవాలో జరిగే నేషనల్ యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ (ఇండియా) 18వ నేషనల్ యూత్ గేమ్స్ చాంపియన్ షిప్ 2024 కబడ్డీ పోటీలలో పాల్గొన్న తరువాత ఇంటర్నేషనల్ స్విజ్జర్లాండ్ లో తలపడనున్నట్లు సాయి తెలిపారు.

# పైసల్లేని పంచాయితీలు




**పట్టించుకోని ప్రత్యేక అధికారులు**

**గ్రామాల్లో పేరుకుపోతున్న సమస్యలు**

**నిధులు కొరతతో పంచాయతీలు విల విల**

**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్ :** పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన పడకేసింది. ఒక్కో అధికారికి మూడు, నాలుగు పంచాయితీ బాధ్యతలను అప్పగించటం, వారు చుట్టపు చూపుగా గ్రామాలకు రావటంతో పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా మారిపోయింది. పారిశుధ్యం పై పర్యవేక్షణ కొరవడ డంతో ప్రజలు సమస్యలతోసతమతమవుతున్నారు. ఏన్కూరు మండలంలో 24 గ్రామపంచాయతీలు ఉండగా ప్రత్యేక అధికారులు నామమాత్రంగా నైనా పల్లెల మొహం చూడటం లేదు. దీంతో పంచాయితీల్లో పర్యవేక్షణ కొరవడింది. దీన్ని ఫలితంగా స్థానికంగా పంచాయతీ కార్యదర్శులపైనే మొత్తం భారం పడుతుంది. ప్రత్యేక అధికారుల పాలనకు ముందు పంచాయతీ ఖాతాల్లోని నిధులను సర్పంచులు వాడేసుకున్నారు. దీంతో ఇప్పుడు పంచాయితీల ఖాతాల్లో ఒక్క పైసా కూడా లేకపోవడంతో పంచాయితీ కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి కొన్ని నెలలుగా నిధులు జమ కావటం లేదు. దీంతో పంచాయితీల పాలన మొక్కుబడిగా సాగుతుంది. గ్రామాల్లో పారిశుధ్య పనులు పూర్తి స్థాయిలో జరగటం లేదు. గతంలో చేపట్టిన పలు పనులకే నెలలు తరబడి బిల్లులు పెండింగ్లో ఉండటంతో కొత్త పనులు చేపట్టే పరిస్థితి లేకుండా పోయింది. ప్రస్తుత వర్షాకాలంలో పారిశుద్ధం మెరుగు పడకపోతే ప్రజలు జబ్బుల బారిన పడే అవకాశం ఉంది. ఇప్పటికే గ్రామాల్లో చిన్న పెద్ద అనే తేడా లేకుండా పల్లె ప్రజలకు అంటు వ్యాధులు ప్రబ లుతున్నాయి. డెంగీ కేసులు పెద్ద సంఖ్యల్లో నమోదవుతున్నాయి. పారిశుద్య చర్యలు తీసుకోకపోతే పరిస్థితి చేయి దాటి పోయే ప్రమాదం ఉందని గ్రామీణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీలో నిధులుకు కటకట గ్రామపంచాయతీలు నిధులు కటకట ను తీవ్రంగా ఎదుర్కొంటున్నాయి. ఖాతాలో డబ్బులు లేక అత్యవసర పనులకు ఖర్చు చేయలేక సతమతమవుతున్నారు. పారిశుద్య కార్మికులకు జీతాలు, పైపుల లీకేజీ మరమ్మతు, బోర్ల మరమ్మతు పనులు, పంచాయతీ ట్రాక్టర్ నెలవారి వాయిదా, గ్రామాల్లో విద్యుత్ దీపాలు, నెల నెల విద్యుత్ బకాయిలు, ఇవన్నీ కచ్చితంగా చెల్లించాల్సిందే, నిధులు లేకపోవడంతో ఈ బరువు బాధ్యతల గురించి ప్రత్యేక అధికారులు అంటీ అంటున్నట్లుగా వ్యవహరిస్తున్నారు. గ్రామ కార్యదర్శులు అప్పులు చేసి ఎలాగోలా కార్మికులకు జీతాలు సర్దుబాటు చేస్తున్నారు. ఇప్పటికే ఒక్క గ్రామపంచాయతీ రూ లక్ష నుంచి రూ రెండు లక్షల వరకు అప్పుచేసి చెల్లిస్తున్నారు. పంచాయితీల ప్రత్యేక అధికారులు ఖర్చు విషయంలో మొఖం చాటేయటంతో భారం అంతా పంచాయతీ కార్యదర్శుల పైనే పడుతుంది. నాలుగు రోజులు ఉండిపోయే వాళ్ళమని ప్రత్యేక అధికారులు దాటివేసి ధోరణి అను సరిస్తున్నట్లుజోరుగా ప్రచారం జరుగుతుంది. అప్పు తెచ్చి పనులు చేస్తున్నాం మండల సెక్రెటరి ల అధ్యక్షుడు ప్రత్యేక అధికారుల పాలనలో సైతం అప్పులు చేసి పనులు చేపడుతున్నాం. పంచాయతీ పారిశుద్య కార్మికులకు వేతనాలు ఇవ్వలేకపోతున్నాం. ఒకవైపు పాలకవర్గాలు లేక ఇంకోవైపు నిధులు లేక అప్పులు చేసి గ్రామపంచాయతీ నిర్వహణకు ఇప్పటివరకు పెట్టిన డబ్బులు ఎప్పుడు ఇస్తారు.. ఇక ముందు అప్పు చేసి పంచాయతీ నిర్వహణకు ఖర్చు పెట్టాలో అన్న మానసిక ఆందోళనలో ఉన్నాం. ఇప్పటికైనా పంచాయతీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి.

## కేజీబి పాఠశాలను సందర్శించిన డీఈవో సోమశేఖర్ శర్మ



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల ను ఖమ్మం డిఇఓ సోమశేఖర్ శర్మ శనివారం సందర్శించి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సరితా ను పలు విషయాలను అడిగారు. విద్యార్థులకు కొద్దిసేపు పాఠాలు చెప్పారు. అవకాశం ఉన్న వరకు పాఠశాల లో మొక్కలు నాటి అదనంగా ఉన్న ఫర్నిచర్ ను అవసరమైన పాఠశాలకు పంపించాలని ఎస్ఓ కు సూచించారు. పెండింగ్ లో ఉన్న కాంట్రాక్టర్ పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఆయన వెంట మధిర ఎరుపాలెం మండల ఎడ్యుకేషన్ అధికారి వై .ప్రభాకర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం సూర్య బ్యూరో:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మంత్రి తొలుత మధ్యాహ్నం 1:30 గంటలకు కూసు మంచిలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫ%శ%డ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 3:30 గంటలకు ఖమ్మం రూరల్ మండలం కొండాపురంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, సాయంత్రం 4:30 గంటలకు ఆరెంపులలో బీటీ రోడ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు ఖమ్మం రూరల్ మండలం గూడూరు పాడులో హెల్త్ సబ్ సెంటర్ భవనాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత సాయంత్రం 5:30 గంటలకు తనగంపాడు గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మంత్రి పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు

## చేపల వేటకు వెళ్లిన వ్యక్తి నీట మునిగి మృతి



**బోనకల్, జులై 13, సూర్య (మేజర్ న్యూస్):** బోనకల్ గ్రామంలో శనివారం చేపల వేటకు వెళ్లిన వ్యక్తి నీట మునిగి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన మరీదు లక్ష్మణ్(43) బోనకల్ గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ గా పని చేస్తున్నాడు. శనివారం సెలవు దినం కావడంతో చేపల వేటకు వెళ్లాడు. రైల్వే ట్రాక్ పక్కనే ఉన్న కుంటలోకి వలతో దిగాడు. లోపల లోతు ఎక్కువగా ఉండటతో నీట మునిగాడు. దగ్గరలో ఉన్న కొందరు నీటిలో దూకి బయటకు తీశారు.కానీ అప్పటికే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి తహసిల్దార్ పున్నం చందర్ గ్రామ పంచాయతీ తరపున మృతుడి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. జరిగిన ప్రమాద ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మధిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## లారీ ఢీ కొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

### చికిత్స పొందుతూ మృతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడని వియ్యం బంజర పోలీసులు తెలిపారు. శనివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో కల్లూరు మండలం రఘునాథ గుడానికి చెందిన మట్ట రాఘవులు తన స్కూటీపై తాళ్లపెంట గ్రామం వచ్చి అనంతరం తిరిగి ఇంటికి వెళుతుండగా టేకులపల్లి సెంటర్ నందు జాతీయ రహదారిని చేరుకోగానే సత్తుపల్లి వైపు నుండి కల్లూరు వైపు వెళ్ళు కంటైనర్ లారీ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాదులో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతుడి కుమార్తె ఫిర్యాదు మేరకు ఎస్ఐ కే వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నిరుద్యోగ మహిళలకు జాబ్ మేళా

**ఖమ్మం సూర్య బ్యూరో:** ఈనెల 15న ఖమ్మం నగరంలోని గాంధీ చౌక్ లో ఉన్న కోటాక్ మహేంద్ర బ్యాంకు ఫస్ట్ ఫ్లోర్ లో రిలయన్స్ నిప్పన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ప్లానింగ్ ఆఫీసర్స్ గా పనిచేసేందుకు 50 ఖాళీలను గాను నిరుద్యోగ మహిళలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కొండపల్లి శ్రీరాం తెలిపారు.మేళా కు వచ్చే నిరుద్యోగ మహిళలు డిగ్రీ అర్హత కలిగి ఉండి,వయో పరిమితి 30 నుంచి 45 ఏళ్ళు కలవారు అయ్యి ఉండాలన్నారు.సోమవారం ఉదయం 10 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఖమ్మం బ్రాండ్ ఇమేజ్ వుండేలా నగర సమగ్రాభివృద్ధి జరగాలి

## వ్యవసాయ, మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల







**ఖమ్మం, (సూర్య బ్యూరో)** ఖమ్మం బ్రాండ్ ఇమేజ్ వుండేలా నగర సమగ్ర అభివృద్ధి జరగాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి ఖమ్మం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నగర అభివృద్ధి పై కార్పొరేటర్లు, అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం నగరం. అందంగా, పరిశుభ్రంగా, అందరికి ఆమోదయోగ్య%శీ%గాఉండాలన్నారు. విద్య, వైద్యం, ప్రశాంతత ఉంటుందని అన్ని వర్గాలకు భరోసా కలగాలన్నారు. నగరానికి అండర్ గ్రౌండ్ డ్రయినేజి సాధిస్తానన్నారు. నగరంలో మంచి గాలి, సురక్షిత త్రాగునీరు, మంచి రోడ్లు, మంచి వాతావరణం కల్పించాలన్నారు. ఇండ్లు నిర్మించుకొని, ఇంకనూ ఇంటి నెంబర్లు లేని ఇండ్లకు నిబంధనల మేరకు ఇంటి నెంబర్లు ఇవ్వాలన్నారు. పనులకు అధికారులు వెంటనే స్పందించాలని, వారి పరిధిలోని పనులు వెంటనే పూర్తి చేయాలని ఆయన తెలిపారు. వర్షాకాలం కనుక శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రోడ్లు, వీధులు పరిశుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలని, డ్రయినేజ్ లు ఎక్కడా బ్లాక్ కాకుండా, నీరు నిల్వకుండా వుండేలా చూడాలన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండ చూడాలని, పైప్ లైన్ లీకేజీలు ఉంటే, వెంటనే నియంత్రించాలని, సరఫరా సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. మీడియన్స్ లో, రోడ్ల కిరువైపుల మంచి మొక్కలు నాటాలని, మొక్కలు నాటేటప్పుడు పైన కరంట్ తీగలు, ముందు ముందు ఇబ్బందులు తలెత్తకుండా వుండేలా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. రోడ్ల వెడల్పుపై దృష్టి పెట్టాలన్నారు. రోడ్ల వెడల్పుతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. రోడ్ల వెడల్పుకు ప్రజలను ఒప్పించాలన్నారు. వాహనాలు ఖమ్మం నగరంలోకి రాకుండా, హైదరాబాద్ తరహాలో అమరావతి- దేవరాంపల్లి రింగ్ రోడ్ నిర్మాణం చేపడతామన్నారు. రోడ్లన్నీటికి సర్వీస్ రోడ్ల ఏర్పాట్లు చేస్తామన్నారు. వర్షాకాలం తర్వాత నగరంలో శాశ్వత పనులపై కార్యాచరణ చేయాలన్నారు. అసెంబ్లీ తర్వాత ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటుచేసి, నగర అభివృద్ధికి చేయాల్సిన పనులకు కార్యరూపం తెస్తానన్నారు. ఈ మూడు నెలలు తాత్కాలిక ఏర్పాట్లతో ప్రజలకు త్రాగునీరు, విద్యుత్, శానిటేషన్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, నగర అభివృద్ధికి ప్రగతి ప్రణాళిక చేయాలన్నారు. ఆదాయం పెంపుకు ప్రణాళికాబద్ద చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్తి, వాణిజ్య, నీటి పన్నుల వసూలు వంద శాతం జరగాలన్నారు. టౌన్ ప్లానింగ్ ద్వారా లే అవుట్ అనుమతుల నుండి ఆదాయం పెంచుకోవాలన్నారు. అనుమతి లేకుండా, అనుమతుల విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై ముందస్తుగా హెచ్చరికలు చేస్తే, సర్దుబాటు చేసుకుంటారని కలెక్టర్ తెలిపారు. చెత్త సేకరణ సమర్థవంతంగా చేయాలన్నారు. ప్రజల సమస్యలపై స్పందించి, మెరుగైన సేవలు అందించాలన్నారు. సమీక్ష లో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, శానిటేషన్ ప్రణాళిక చేసినట్లు, వార్డుల వారిగా కార్పొరేటర్లకు అందజేయనున్నట్లు తెలిపారు. ఏబిసి కేంద్రం ద్వారా త్వరలో కుక్కల జనాభా నియంత్రణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జేసిబి, ట్రాక్టర్, పరికరాల మరమ్మత్తులు చేపట్టి, పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెస్తామన్నారు. అంతకుముందు నగరపాలక సంస్థ కు మంత్రి హెూదాలో వచ్చిన మంత్రిని మేయర్, కార్పొరేటర్లు సన్మానించారు. సమీక్షలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, ఎలక్ట్రిసిటీ ఎస్ఇ సురేందర్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జోస్ అలుక్కాస్ సరికొత్త షోరూమ్ ప్రారంభం






**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ జోస్ ఆలుక్కాస్ తమ సరికొత్త జ్యువెల్లరీ షోరూలను తెలంగాణలోని ఖమ్మంలో ప్రారంభించింది. ఈ షోరూంను. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో సెలబ్రిటీ గెస్ట్ సినీనటి సంయుక్త మేనన్ పాల్గొన్నారు.మేనేజింగ్ డైరెక్టర్లు వర్గీస్ ఆయిక్కా, పాల్ జె అలుక్కా జోస్ అలుక్కా ఈ వేడుకకు హాజరయ్యారు. ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్ కనీసం రూ.60,000 విలువైన బంగారు ఆభరణాలు వజ్రాలు కొనుగోలు చేసిన వినియోగదారులు ప్రోత్సాహకంగా ఒక బంగారు నాణేన్ని అందుకనే ఈ అవకాశం జూలై 14 వరకు లభ్య మవుతుంది. వినియోగదారులు వజ్రాలపై 20 శాతంతగ్గింపును, ప్లాటినం ఆభరణాలపై 7 శాతం తగ్గింపును పొందవచ్చు. అదనంగా, వివాహ వేడుకల కోసం చేసే కొనుగోళ్ళపై ఆకర్షణీయమైన తగ్గింపులు ఉంటాయి. అంతేకాదు, ప్రతి కొనుగోలుతో ఒక ఉచిత బహుమతి లభిస్తుంది. వినియోగదారులు శిమ పాత బంగారాన్ని హెచ్ యు ఐ.డి హాల్మార్క్ కలిగిన కొత్త బంగారు ఆభరణాలతో ఎక్స్చేంజ్ చేసుకోవాలనీ వాటితో లభించే లాభాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. (ఈ పరికొత్త షోరూమ్లో వైవిధ్యభరితమైన, ఆకర్షణీయమైన బంగారు ఆభరణాలు, వజ్రాలు, ప్లాటినం మరియు వెండి కలెక్షన్ల అద్భుతమైన డిజైన్లు కొలువుతీరింది" అని చైర్మన్ జోస్ అల తెలిపారు.





# బేబీమూన్ హై స్కూల్ లో ఉత్తర, దక్షిణ భారతీయ ఫుడ్ ఫెస్టివల్










**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం నగరంలోని స్థానిక బేబిమూన్ డే స్కూల్ లో "బేబిమూన్ యంగ్ విజ్ ఫెస్ట్ - 2024" పేరుతో నిర్వహించిన వేడుకలో భాగంగా నర్సరీ, యల్కేజీ, యూకేజీ, ఫస్ట్ క్లాస్ విభాగంలో ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తాము తయారుచేసిన పలు రకాల ఉత్తర, దక్షిణ భారతీయ వంటకాలతో అధిక సంఖ్యలో పాల్గొని, విద్యార్థులు సెఫ్ డ్రెస్సింగ్ తో స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి కేసా వీరన్న రిబ్బన్ కట్ చేసి ప్రారంభిచారు. తమ తమ వంటకాల రుచులతో ఆహుతులను ఆకట్టుకొని ఆహా! ఏమిరుచి !అనరా మైమరచి అనేలా అటు సందర్శకుల నుంచి, యాజమాన్యం ఇటు ఉపాధ్యాయుల ప్రశంసలను పొందారు .విద్యార్థుల తల్లిదండ్రుల పలుతీరు వంటకాల రుచులను ఆస్వాదించి పలువురు వారిని బహుగా కొనియాడారు. ఈనాటి కార్యక్రమ ముగింపు సమావేశంలో ఈనాటి ముఖ్య అతిథి బేబీ మూన్ పాఠశాలల అధినేత, కరస్పాండెంట్ శ్రీ కేసా వీరన్న మాట్లాడుతూ- ఆరోగ్యమేమహా భాగ్యమని మన ఆరోగ్యం మన ఆహారం అలవాట్లు పై ఆధారపడి వుంటుంది అన్నారు ఆరోగ్యవంతులే ధనవంతుల, ఉత్సాహవంతులు కార్యసాధకులవుతారని అన్నారు. ఇటీవల కాలంలో మారిన ఆధునిక మానవ జీవన శైలిలో పెను మార్పులు చోటు చేసుకున్నాయని, ముఖ్యంగా నేటి యువతరం మన సంప్రదాయ పౌష్టిక ఆహార వంటకాలకు దూరమవుతూ, అధిక మోతాదులో నూనెలు మసాలాలు వుండే ఫాస్ట్ ఫుడ్స్ , జంక్ ఫుడ్స్ కు అలవాటు పడి, యువత నిర్వీర్యం అవు తుందని, కలుషితమైన ఆధునిక ఆహారపు అలవాట్లు వలన శరీరం సరియైన శక్తిని పొందక భయంకరమైన రోగాల భారిన పడుతుందని - మంచి ఆహారపు అలవాట్లపట్ల విద్యార్థులకు చక్కని అవగాహన పెంపొందించేందుకు ఆరోగ్యకరమైన అమ్మచేతి వంటకాలతో ఈ ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించామని, దీనికి నర్సరీ, యల్కేజీ, యూకేజీ, ఫస్ట్ క్రాస్ విద్యార్థుల తల్లిదండ్రులు చక్కని సహాయ సహకారలతో, ఉపాధ్యయుల సమన్వయంతో అద్భుతమైన బేబీ మూన్ ఉత్తర, దక్షిణ భారతీయ ఫుడ్ ఫెస్టివల్ని నిర్వహించుకున్నామని కొనియాడారు. డైరెక్టర్ కేసా భాస్కర్ మాట్లాడుతూ - నేటి యువతరం ముఖ్యంగా విద్యార్దులు మంచి జీవన శైలిని అలవర్చుకొని, ఇలాంటి సాంప్రదాయక వంటకాలైన పులగం,కిచిడి, పొంగలి,ఆవడలు, దద్దోజనం పరమార్థం, వరి గోధుమ వంటి మిశ్రమ ఆహారంతో పాటుగా పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాలు ఖనిజ లవణాలు విటమిన్లు, పీచు పదార్థాలు పోషకాలు అధికంగా వుండే ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. తద్వారా యువత ఆరోగ్యవంతగా వుండి నవభారత నిర్మాణానికి దోహద పడతారని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం, బోధన భోధనేతర ఉపాధ్యయ వర్గం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.